కిశోర్‌బాబును కలిసిన ఎంపీ నామా, మాజీ మంత్రి పువ్వాడ

ఖమ్మం రూరల్, మార్చి 7: ఇటీవల ఓ కేసులో జైలుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకుడు దేవభక్తిని కిశోర్‌బాబును ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కలుసుకున్నారు. గురువారం నగరంలోని జిల్లా జైలులో వారు ములాఖత్ ద్వారా కిశోర్‌బాబును కలిశారు.

ఘనంగా 'ప్రియదర్శిని' వార్షికోత్సవం

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 7: నగరంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కాకతీయ యూనివర్సిటీ వీసీ రమేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. క్రమశిక్షణతో కూడిన చదువు భవిష్యత్‌ను ఉజ్వలంగా మారుస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు, ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కోటయ్యకు పరామర్శ

కోటయ్యను పరామర్శిస్తున్న ఎంపీ నామా

చింతకాని, మార్చి 7: మండల పరిధిలోని నేరడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల కమిటీ సభ్యులు, సొసైటీ డైరెక్టర్ నన్నక కోటయ్యను ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ఆసుపత్రిలో గురువారం పరామర్శించారు. యోగక్షేమాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిక్కసాని దామోదరరావు, సరిపుడి గోపి సందేశ్, సరిపుడి వెంకటేశ్వర్లు, నన్నక రవి తేజ, కృష్ణప్రసాద్ ఉన్నారు.

గృహిణికి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు

బోనకల్లు, మార్చి 7: మండలంలోని గోవిందాపురం-ఎల్ గ్రామానికి చెందిన కోసూరి స్వాతి గృహిణిగా ఉంటూ రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ ఫలితాల్లో స్వాతి మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో, జూనియర్ లెక్చరర్ ఎంపికైంది.

జాతరకు వేళాయె..

నేడు మహా శివరాత్రి పర్వం..
పలు మండలాల్లో మూడు రోజులపాటు జాతరలు
ఆలయాలను ముస్తాబుచేసిన నిర్వాహకులు

కారేపల్లి : గేట్‌కారేపల్లిలోని రామలింగేశ్వర దేవాలయం

తీర్థాలలో పర్యటిస్తున్న పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

కారేపల్లి, మార్చి 7: మండలంలోని పోలంపల్లి పంచాయతీలోగల కోటిలింగాల (మహాశివరాత్రి) జాతర శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జరగనుంది. ఇల్లెందు డివిజన్‌లో రెండవ పెద్ద జాతరగా ఇది ప్రసిద్ధిచెందింది. ఈ జాతరకు వేలమంది భక్తులు తరలివస్తారు. పక్కనేగల కోటిలింగాల వాగులో పుణ్య స్నానాలు ఆచరించి, శివపార్వతులను దర్శించుకుంటారు. శుక్రవారం రాత్రి స్వామి వారి కల్యాణం ఉంటుంది.

మహాశివరాత్రి ఏర్పాట్ల పరిశీలన

వైరా రూరల్, మార్చి 7: మండలంలోని స్నానాల లక్ష్మీపురం రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర శుక్రవారం రాత్రి నుంచి 11వ తేదీ వరకు కొనసాగుతుంది. 8వ తేదీ అర్ధరాత్రి 12 గంటలకు శివపార్వతుల కల్యాణోత్సవం ఉంటుంది. జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ గురువారం పరిశీలించారు. కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులు హాజరవుతారని చెప్పారు.

నీలాద్రికి ప్రత్యేక బస్సులు

సత్తుపల్లి, మార్చి 7: పెనుబల్లి మండలం నీలాద్రిలోని నీలాద్రీశ్వరాలయస్వామి ఆలయానికి శుక్రవారం తెల్లవారుజామున 3.00 గంటల నుంచి ప్రతి పది నిముషాలకు ఒకటి చొప్పున బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి తెలిపారు. సత్తుపల్లి నుంచి నీలాద్రికి 20 ప్రత్యేక బస్సులను శనివారం ఉదయం వరకు నడపనున్నట్లు తెలిపారు.

స్నానాల లక్ష్మీపురానికి..

వైరా రూరల్, మార్చి 7: వైరా నుంచి స్నానాల లక్ష్మీపురం వరకు శుక్రవారం ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు మధిర డిపో మేనేజర్ డి.శంకర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు.

కాశ్మీర శివాలయ జాతర ఏర్పాట్ల పరిశీలన

కల్లూరు, మార్చి 7: స్థానిక పుల్లయ్య బంజరు రోడ్డులోని కాశ్మీర మహాదైవక్షేత్రం(శివాలయం)లో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను రూరల్ సీఐ వెంకటేష్ గౌడ్, ఎస్సై షాకీర్ గురువారం పరిశీలించారు.

శివరాత్రి వేడుకలకు పటిష్ట చర్యలు : సీపీ

ఖమ్మం రూరల్, మార్చి 7: మహాశివరాత్రి వేడుకలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ సునీల్‌దత్ తెలిపారు. గురువారం మండలంలోని తీర్థాల సంఘమేశ్వర ఆలయాన్ని ఆయన సందర్శించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఏసీపీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తీర్థాల జాతరకు ప్రత్యేక పార్కింగ్‌లు

మండలంలోని తీర్థాల సంఘమేశ్వర ఆలయానికి వచ్చే భక్తులు నిర్దేశించిన పార్కింగ్ స్థలాలలోనే వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని సీపీ సునీల్‌దత్ సూచించారు. ఈ సందర్భంగా రూట్ మ్యాప్ వివరాలను ఆయన గురువారం విడుదల చేశారు. నిర్దేశించిన ప్రదేశాలలోనే పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

తిరుమలాయపాలెం, మార్చి 7: మండలంలోని పిండిప్రోలు, బీరోలు, సుబ్లేడు, కాకరవాయి శివాలయాల్లో నేడు పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆలయ ధర్మకర్త మడికంటి వీరభద్రస్వామి అన్ని పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

కాశ్మీర మహాదైవక్షేత్రాన్ని పరిశీలిస్తున్న సీఐ వెంకటేష్, ఎస్సై షాకీర్

ఉత్తమ మహిళా పారిశ్రామిక వేత్తగా 'శ్రీచైతన్య శ్రీవిద్య'

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి7: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గురువారం ముంబయిలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ నుంచి ఉత్తమ మహిళా పారిశ్రామిక వేత్త అవార్డును తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య అందుకున్నారు. దేశ వ్యాప్తంగా 34 మంది మహిళా పారిశ్రామికవేత్తలను ఎంపిక చేయగా తెలంగాణ నుంచి ఈమె స్థానం పొందారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పు తెస్తూ వారి విద్యాసంస్థల ద్వారా లక్షల మందిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఆమె క్రియాశీలక పాత్ర పోషించినట్లు బ్యాంకు ప్రతినిధులు సభలో పేర్కొన్నారు. కాగా, బ్యాంక్ ఎండీ, సీఈవో మణిమేఖలై ముంబయిలో శ్రీవిద్యకు ఈ అవార్డును అందించి శాలువాతో సన్మానించారు.

నూతన పద్ధతుల్లో విద్యాబోధన అభినందనీయం: తుమ్మల

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 7: క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను మిలీనియం స్కూల్లో అందిస్తారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నగరంలోని సీక్వెల్ రీసార్ట్స్‌లో గురువారం నిర్వహించిన మిలీనియం హైస్కూల్ 14వ వార్షికోత్సవాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలు కలిగి కేంబ్రిడ్జ్‌తో ఒప్పందం చేసుకొకున్న మిలీనియం హైస్కూల్ నూతన పద్ధతుల్లో బోధన అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కరస్పాండెంట్ మహమ్మద్ జాహేద్‌అలీ, మువ్వా శ్రీనివాసరావు, గుర్రం కాంతారావు పాల్గొన్నారు.

నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో బీఆర్ఎస్ నాయకుడు గుండాల కృష్ణ-కవిత దంపతుల కూతురు ధాత్రి, చైతన్యల వివాహ రిసెప్షన్ గురువారం రాత్రి జరిగింది. ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, కొండబాల కోటేశ్వరరావు, బానోతు చంద్రావతి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

ఖమ్మం వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

ర్యాలీగా బయల్దేరి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎర్రుపాలెం, మార్చి 7: ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామా నాగేశ్వరరావు గెలుపే లక్ష్యంగా ఖమ్మంలో జరుగుతున్న ఖమ్మం పార్లమెంట్ ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ మండల నాయకులు బయలుదేరి వెళ్లారు. నాయకులు పంబి సాంబశివరావు, మూల్పూరి శ్రీనివాసరావు, సగ్గుర్తి కిశోర్‌బాబు, కోట శ్రీనివాసరావు, పెనుగొండ రవి, ఇనుపనూరి శివాజీ, కాలసాని వెంకటనారాయణ, రామిరెడ్డి, తోటపల్లి బాలరాజు, కొలపాల ప్రవీణ్, మందడపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఖమ్మంకు బయల్దేరి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు

మధిర, మార్చి 7: ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా గెలుపు కోరుతూ ఖమ్మంలో ఏర్పాటు చేసిన సమావేశానికి గురువారం బీఆర్ఎస్ మండల నాయకులు బయల్దేరి వెళ్లారు. మొండితోక లత, రావూరి శ్రీనివాసరావు, అరిగె శ్రీనివాసరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, బిక్కి ప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, అప్పారావు, రాఘవరావు, అబ్బూరి రామన్ పాల్గొన్నారు.

శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు అత్యున్నత పురస్కారం

ఖమ్మం రూరల్, మార్చి 7: మండల పరిధిలోని పొన్నెకల్ శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలకు బెస్ట్ ప్లేస్‌మెంట్ అవార్డు వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పన్నాల కృష్ణమూర్తి తెలిపారు. జేఎన్‌టీయూ హైదరాబాద్ ఆడిటోరియంలో గురువారం జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ కట్టా నర్సింహారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే వెంకటేశ్వరరావు, ఏఐసీ డైరెక్టర్ ప్రొఫెసర్ రజనీ, రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్ చేతుల మీదుగా కళాశాల ట్రైనింగ్ ఆఫీసర్ రాకేష్ అవార్డు అందుకున్నట్లు పేర్కొన్నారు.

నాణ్యమైన ఎరువులు అందించాలి : డీఏవో

రికార్డులను పరిశీలిస్తున్న డీఏవో విజయనిర్మల

ఎర్రుపాలెం, మార్చి 7: రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందించాలని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల అన్నారు. గురువారం ఆమె ఏవో విజయభాస్కర్ రెడ్డితో కలిసి మండలంలోని తక్కెళ్లపాడు, మీనవోలు, అయ్యావారిగూడెం, ఎర్రుపాలెం గ్రామాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేటు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. సహకార సంఘాలు, ప్రైవేటు దుకాణదారులు రైతులకు అవసరమయ్యే అన్ని ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఈవోలు ధాత్రి, బాలకృష్ణ, శ్రీకాంత్, సహకార సంఘాల సీఈవోలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ప్రీ బడ్జెట్ సమావేశం

మధిర, మార్చి 7: మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత అధ్యక్షతన గురువారం 2024-25 ప్రీ-బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలిటీ అభివృద్ధికి బడ్జెట్ మీద చర్చించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శీలం విద్యాలత, కౌన్సిలర్లు మాధురి, నాగరాణి, అనిత, నాగేశ్వరరావు, కోన ధనికుమార్, సులోచన, మునుగోటి వెంకటేశ్వర్లు, లక్ష్మి, కట్టా గాంధీ, మున్సిపల్ కమిషనర్ అహమద్ షఫీఉల్లా, మేనేజర్ రవీందర్, ఏఈ నరేష్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్ అధికారి రమేష్ పాల్గొన్నారు.

అడిషనల్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాదరావు

ఖమ్మం వ్యవసాయం, మార్చి 7 : అడిషనల్ డీసీపీ(లా అండ్ ఆర్డర్)గా జీ ప్రసాదరావు గురువారం బాధ్యతలు స్వీకరించి అనంతరం పోలీస్ కమిషనర్‌ను సునీల్ దత్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సీపీకి పుష్పగుచ్ఛం అందించారు.

'పది' విద్యార్థులకు స్టడీ చైర్స్ వితరణ

స్టడీ చైర్స్, ప్యాడ్స్ అందజేస్తున్న సాయికార్తీక్

రఘునాథపాలెం, మార్చి 7 : నగరంలోని పాండురంగాపురానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి తుమ్మలపూడి సాయికిరణ్ గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు రూ.80వేల విలువైన స్టడీ చైర్స్, స్టడీ ప్యాడ్స్ వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని దానిని పట్టుదలతో సాధించాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం, పూర్వ విద్యార్థి రాకేశ్‌దత్త, సాయికిరణ్ కుటుంబ సభ్యులు శేషగిరిరావు, కార్తీక్, జగదీశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర** బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **లకావత్ సీతమ్మ**, W/o : (లేటు) లకావత్ వెంకన్న, **వయస్సు :** 50 సం||లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం. 1-4, లకావత్ తండ, చంద్రుతండ, పాతర్లపాడు, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అష్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం రెవిన్యూ, పెద్దతండ గ్రామ పంచాయితీ పరిధిలో గల గ్రామ పంచాయితీ ఇ.నెం. 9-70 గల ఇంటికి సంబంధించిన ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం : 133-08 చ||గ|| = 111-26 చ||మీ||, డాక్యుమెంట్ నెం. **10140/2021** గల అట్టి స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** శాంతి గారి గృహము, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** బుచ్చి గారి గృహము, **దక్షిణం :** బాణోత్ బుజ్జి, W/o. రెడ్యానాయక్ గారి గృహము.

దండా సుధాకర్ రావు, అడ్వకేట్, ఖమ్మం.
సెల్ : 9399311809

మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులు

సత్తుపల్లి రూరల్, మార్చి 7: మండలంలోని రుద్రాక్షపల్లి ప్రభుత్వ పాఠశాల 8వ తరగతి మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులను దాసరి మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ బాధ్యులు దాసరి శ్రీధర్‌రెడ్డి, ప్రసాదరెడ్డి, భాస్కరరెడ్డి గురువారం ఆ పాఠశాల వార్షికోత్సవంలో అందించారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను తెలుగు ఉపాధ్యాయురాలు పి.రమాదేవి పంపిణీ చేశారు. ఈ దాతలను నోడల్ ఆఫీసర్ నక్కా రాజేశ్వరరావు, హెచ్‌ఎం రత్తయ్య సత్కరించారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, రామారావు, సంధ్య, రమేష్ బాబు, రమాదేవి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

సమాజమే శిల్పం.. 'ఆమె'నే శిల్పి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి

దానవాయిగూడెం గురుకుల పాఠశాలలో..

మహిళా దినోత్సవంలో సీనియర్ సివిల్ జడ్జి అరుణకుమారి

సత్తుపల్లి టౌన్, మార్చి 7: ''మన సమాజం ఒక శిల్పం. ఆ శిల్పాన్ని చెక్కింది మహిళలు'' అని, సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణకుమారి అన్నారు. స్థానిక జేవీఆర్ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిత, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో గురువారం మహిళా దినోత్సవం జరిగింది. ముఖ్య అతిథి అరుణకుమారి మాట్లాడుతూ.. ఏదేని మంచి పనిని సాధించాలని మహిళలు గట్టిగా సంకల్పిస్తే తప్పక సఫలీకృతులవుతారని అన్నారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

వేంసూరు, మార్చి 7: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ ఇందుప్రియాంక, డాక్టర్ పల్లవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మల్లీశ్వరి, భవాని, వెటర్నరీ డాక్టర్ షఫియా, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు ఉమాసుందరిని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని సన్మానించారు.

సింగరేణి ఉద్యోగుల ఆధ్వర్యంలో...

సత్తుపల్లి టౌన్, మార్చి 7: పట్టణంలోని సింగరేణి ఉద్యోగులు గురువారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. సింగరేణి ఉద్యోగినులను ముఖ్య అతిథి, ఎమ్మెల్యే మట్టా రాగమయి సత్కరించారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోట సుజలారాణి, సింగరేణి పీవో వెంకటాచారి పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

మధిర, మార్చి7: మధిర మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ.నాగలక్ష్మి, కోర్టు సిబ్బంది దివి హనీషా, భానవ, శ్రావణి, వందన, అనూష, దివ్య, భారతమ్మ, మహిళా న్యాయవాది తూములూరి సంధ్యను ఘనంగా సన్మానించారు.

దెందుకూరులో...

మధిరరూరల్, మార్చి 7: మండలఃలోని దెందుకూరులో మహిళా దినోత్సవం పురస్కరించుకొని గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు.

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం, మార్చి 7: మండలంలోని జమలాపురం యూనియన్ బ్యాంకులో మహిళా ఖాతాదారులైన వాసిరెడ్డి శివకుమారి, సామునూరి సుశీలమ్మను బ్యాంకు మేనేజర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానించారు.

డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో..

కొణిజర్ల, మార్చి 7: మండలంలోని బస్వాపురం గ్రామంలో మహిళా సాధికారత, మెహందీ, ముగ్గుల పోటీలను డ్వాక్రా సంఘాలు నిర్వహించాయి. విజేతలకు బహుమతులను ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు అందజేశారు.

మహిళా దినోత్సవం వేడుకలు..

మహిళలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కూసుమంచి(నేలకొండపల్లి), మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నేలకొండపల్లిలో మదర్ తెరిసా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం వేడుకలు జరిగాయి. అధ్యక్షురాలు బొల్లికొండ శ్రీలత, ఎంపీపీ వజ్జా రమ్య, ఎంపీడీవో ఎర్రయ్య, ఏపీఎం సునీత, ఎంపీటీసీ బొందయ్య, ఏపీఎం అశోక్ రాణి, మహిళలు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో..

ఖమ్మం వ్యవసాయం, మార్చి 7: మహిళా దినోత్సవం సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో గురువారం వేడుకలు నిర్వహించారు. నగరంలోని ఆ బ్యాంకు ప్రధాన కార్యాలయంలో మహిళలకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించారు.

'మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి'??

రఘునాథపాలెం, మార్చి 7: నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షురాలు బానోతు ప్రమీల పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రోటరీనగర్‌లో గురువారం జరిగిన వేడుకల్లో ఆమె మాట్లాడారు. అలాగే, దానవాయిగూడెం మహాత్మాగాంధీ బాలికల ఆశ్రమ గురుకుల పాఠశాలలోనూ, బూడిదెంపాడు అంగన్‌వాడీలోనూ వేడుకలు నిర్వహించారు.

నేలకొండపల్లిలో ...

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, KORLAGUNTA SREENIVASA RAO (OLD NAME) R/O. H.NO. 9-2-45, TEACHERS COLONY, PALVANCHA, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA. CHANGED MY NAME AS KORLAGUNTA SRINIVASA RAO (NEW NAME) S/O. KORLAGUNTA MALLAIAH.
KMM

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311802-All

లీజుకు కావలెను

★అన్నపురెడ్డిపల్లి గ్రామ పరిధిలో 1800 చ||అ|| మరియు పార్కింగ్ సౌకర్యం గల భవనం బ్యాంక్ కొరకు కావలెను. నిర్మాణములో వున్నవి కూడా పరిశీలించబడును. ది.15-03-2024 అంతకు ముందుగాని బ్రాంచిలో సంప్రదించగలరు. APGVB Manager, అన్నపురెడ్డిపల్లి, సెల్ : 9490157170
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

భవనం పైనుంచి పడి కార్మికుడు మృతి

ఖమ్మం వ్యవసాయం, మార్చి 7 : భవనం పైనుంచి పడి హమాలి కార్మికుడు మృతిచెందిన ఘటన ఖమ్మం త్రీటౌన్ ప్రాంతంలో బుధవారం చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామానికి చెందిన గుగులోత్ వీరు(40) వ్యవసాయ మార్కెట్లో హమాలీగా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా భార్యా, పిల్లలతో కలిసి వైరా మండలం గొల్లపుడిలో నివాసం ఉంటూ ప్రతిరోజూ మార్కెట్‌కు వచ్చి వెళ్తున్నాడు. ప్రస్తుతం మిర్చి సీజన్ కావడంతో బుధవారం వరకు లోడింగ్ చేసి తనతోటి కార్మికుడు జగదీశ్ ఖమ్మం నగరంలోని గాంధీనగర్‌లో నివాసం ఉంటుండగా అతనితో వాళ్ల ఇంటికెళ్లాడు. అక్కడే భోజనం చేసి రాత్రి నిద్రించాడు. తెల్లవారుజామున ఒక్కసారిగా పెద్దశబ్దం రావడంతో క్రింద నివాసం ఉంటున్న వారు లేచి చూడగా వీరు అపస్మారకస్థితిలో ఉన్నాడు. వారు కేకలు వేయడంతో జగదీశ్ లేచి క్రిందకు వచ్చి చూడగా వీరు పడిపోయి ఉన్నాడు. వెంటనే 108 ద్వారా వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతచెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

నానమ్మను కడతేర్చిన మనవడు

ముదిగొండ, మార్చి 7 : చెడు వ్యసనాలకు అలవాటుపడిన మనవడిని పద్ధతి మార్చుకోవాలని మందలించిన నానమ్మను కడతేర్చిన ఘటన ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం అమ్మపేట గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చాగంటి కమలమ్మ(80) గురువారం ఉదయం రక్తపు మడుగులో ఉండటాన్ని గమనించిన చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. వ్యసనాలకు బానిసైన ఆమె మనవడు చాగంటి రామకృష్ణ తరచూ ఆమెతో గొడవ పడుతుంటాడని గుర్తించారు. ఆ దిశగా విచారణ చేపట్టిన పోలీసులు రామకృష్ణే హత్య చేసినట్లు నిర్ధారించారు. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో హత్య జరిగి ఉండవచ్చని, రోకలితో కమలమ్మ తలపై మోదగా బలమైన గాయమై మరణించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. పోలీసులు రామకృష్ణను అదుపులోకి తీసుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గజ్జెల నరేశ్ తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్య

ముదిగొండ, మార్చి 7: కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని ధనియాలగూడెం గ్రామానికి చెందిన అవుల ఉపేందర్ (35) బోర్‌వెల్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఉపేందర్‌కు 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కొన్నేళ్లుగా కుటుంబంలో కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఉపేందర్ గురువారం ఉదయం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

నగరంలో మంచినీటికి కొరత రావద్దు

ఖమ్మం, మార్చి 7: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లోనూ తాగునీటికి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. దానవాయిగూడెంలోని ఫిల్టర్ బెడ్ ఎస్ఈ, ఈఈ, డిప్యూటీ ఈఈ, ఏఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్లతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. షెడ్యూల్ ప్రకారం డివిజన్ల వారీగా నీటిని విడుదల చేయాలని సూచించారు. నీటి సరఫరాలో ఏమైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే, బోర్ల మరమ్మతులుంటే రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. రమణగుట్ట, కేసీఆర్ టవర్స్, వైఎస్ఆర్ నగర్, ఎల్బీనగర్ వంటి ప్రదేశాల్లో నీటి కొరత ఉండే అవకాశం ఉన్నందున అక్కడికి దగ్గరలో ఉన్న బోర్లను గుర్తించి వాటి నీటిని వినియోగించుకొని సూచించారు.

గీత రచయిత 'యడవల్లి'కి అవార్డు ప్రదానం

అవార్డు అందుకుంటున్న ప్రభాకర్

రఘునాథపాలెం, మార్చి 7: ఖమ్మానికి చెందిన ప్రముఖ గీత రచయిత యడవల్లి ప్రభాకర్‌కు హైదరాబాద్‌కు చెందిన మెగా ఎంటర్‌ప్రైజెస్ సంస్థ మూడో ఈవెంట్‌లో భాగంగా 2024 సంవత్సరానికి గాను నంది అవార్డును ప్రదానం చేసింది. ఈ మేరకు ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఆ అవార్డును అందుకున్నారు. ఇప్పటికే సాహితీ రత్న జాతీయ అవార్డు గ్రహీత, ఉత్తమ గీత రచయిత అవార్డు గ్రహీతగా ఉన్న ప్రభాకర్‌కు తాజాగా మరో అవార్డు లభించడం పట్ల నగర సాహితీ వేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

'జేఈఈ మెయిన్ బీఆర్క్'లో హార్వెస్ట్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, మార్చి 7: నగరంలోని హార్వెస్ట్ కళాశాలకు చెందిన విద్యార్థులు జేఈఈ మెయిన్ బీఆర్క్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి గురువారం తెలిపారు. కళాశాలకు చెందిన సత్యథాగర్, చిన్మయి, కౌశిక్, కార్తిక, రాహుల్ అనే విద్యార్థులు 99.63, 98.98, 97.97, 97.52, 97.13, 96.86 పర్సంటైళ్లతో రాణించినట్లు వివరించారు.

అర్హులైన లబ్ధిదారులకు జీరో కరెంట్ బిల్లులు

మధిర, మార్చి 7: అర్హులైన లబ్ధిదారులందరికీ జీరో బిల్లు అందజేస్తామని మధిర సబ్‌డివిజన్ ఏడీఈ ఎం.అనురాధ తెలిపారు. గురువారం స్థానిక ఏడీఈ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. వినియోగదారులు ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లో ఆన్‌లైన్ చేయించుకోవాలన్నారు. ఇప్పటి వరకు సబ్‌డివిజన్ పరిధిలో 6313 మందికి జీరో బిల్లులు అందజేశామని తెలిపారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామాకు సత్కారం

సత్తుపల్లి, మార్చి 7: బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావును సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ గురువారం ఖమ్మంలో సత్కరించారు. జడ్పీటీసీ మెంబర్ కూసంపూడి రామారావు, నాయకులు దొడ్డా శంకర్‌రావు, అద్దంకి అనిల్, వల్లభనేని పవన్ పాల్గొన్నారు.